సౌందర్యకు ప్రతిష్టాత్మక పిహెచ్‌డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని అరవింద్ నగర్ పటేల్ రోడ్డు నివాసి కారపురెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, పద్మలత దంపతుల కుమార్తె సౌందర్య కారపురెడ్డి యుఎస్ఎలోని ప్రతిష్టాత్మక అలబామా స్టేట్ యూనివర్సిటీ నుంచి హెచ్‌పిడి పట్టా అందుకున్నారు. ఆమె విద్యాభ్యాసం అంతా కడప నగరంలోనే కొనసాగింది. బయో టెక్నాలజీలో సౌందర్య పిహెచ్‌డి పొందారు. ప్రస్తుతం ఆమె శాస్త్రవేత్తగా కొనసాగుతున్నారు.యుఎస్‌లోని నాసాలో ప్రాజెక్టు వర్క్ చేస్తున్నారు. ఈమె భర్త రాజేశ్వర్ రెడ్డి సాఫ్ట్‌వేర్ డిజైనర్. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సౌందర్య సోదరుడు కారపురెడ్డి అర్జున్, సోదరి ఐశ్వర్య ఆకాంక్షించారు.

సమస్యల పరిష్కారంపై స్పష్టతేదీ?

- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వంలో స్పష్టత కొరవడిందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపించారు. శనివారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కారవుతాయని ఆశించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కూటమి పెద్దలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు తమకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంతోపాటు 12వ పిఆర్‌సిని అమలు చేసి తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తారని భావించారన్నారు. పిఆర్‌సి అమలు సంగతి అటుంచితే, పిఆర్‌సి చైర్మన్‌ను నియమించడంలో సైతం కాలయాపన చేస్తున్నారన్నారు. గడువు ముగిసి రెండున్నరేళ్లు కావస్తున్నా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఎలు చెల్లించాల్సి ఉండగా కేవలం ఒక్క డిఎ తోనే సరిపెట్టడం, డిఎల కోసం సైతం పోరాటాలు చేపట్టడంతో పాటు ఆ ఒక్క డి.ఎ కోసం ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించాల్సి రావడం మంచి పరిణామం కాదన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిలను ఆరు మాసాలలోగా రోడ్ మ్యాప్ ప్రకటించి చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం రూ.8500 కోట్ల బకాయిలను మాత్రమే చెల్లించిందని, మిగతా రూ.25 వేల కోట్ల బకాయిల చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించడం తగదన్నారు. 25 ఏళ్ల పైబడి సర్వీసును పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పరీక్షలు పెట్టడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చట్టసవరణకు ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. టెట్ కత్తిని ఉపాధ్యాయుల మెడపై వేలాడదీస్తే ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యా బోధన జరగదనే విషయాన్ని గుర్తించాలన్నారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయబోమనే మాటకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. పాఠశాల పరిసరాల వరకు విస్తరిస్తున్న మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ జి.గోపీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు యజమానుల కోసమే : ఎల్ఐసి

ప్రజాశక్తి - కడప అర్బన్

29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ సెప్టెంబర్ నవంబర్ 21 నుంచి కేంద్రం అమల్లోకి తేవడం పరిశ్రమల యజమానుల కోసమేనని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య అన్నారు. సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో 'కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు ఎవరికోసం?' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ వల్ల కనీస వేతనాలకు గ్యారెంటీ లేదన్నారు. యూనియన్ ఏర్పాటు భవిష్యత్తులో కష్టమవుతుందని పేర్కొన్నారు. సమ్మె నిర్వహించుకోవటం, సమస్యలు పరిష్కరించుకోవటం క్లిష్టంగా మారుతుందని చెప్పారు. రాజ్యాంగ పరిధిలోనే ఏ సమస్యలైనా పరిష్కారం అవుతాయని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని చెప్పారు. ప్రముఖ న్యాయవాది, బిఆర్ అంబేద్కర్ మిషన్ కార్యదర్శి ఎ. సంపత్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్త్రీలకు సమానత్వాన్ని ప్రసాదించిందని, కార్మికులకు హక్కులను ఇచ్చిందని, పౌరులకు స్వేచ్ఛలను గ్యారెంటీ చేసిందని పేర్కొన్నారు. వివాదాస్పదమైన, సున్నితమైన అయోధ్య వ్యవహారం, షాబానో వ్యవహారం కూడా కోర్టు పరిధిలోనే పరిష్కారం కావాల్సి వచ్చిందని గుర్తు చేశారు. సెమినార్‌కు అధ్యక్షత వహించిన సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకుంటే ప్రజలకు, లేబర్ కోడ్‌లను ప్రతిఘటిస్తే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తొలుత భారత రాజ్యాంగ పీఠికని సబికులంతా గొంతు కలిపి చదవడంతో సెమినార్ ప్రారంభమైంది. ఈ సెమినార్‌లో వివిధ రంగాలకు సంబంధించిన ఉద్యోగ సంఘాల నాయకులు అవధానం శ్రీనివాస్, కె.జగదీష్, జి.నారాయణ రెడ్డి, బి.లక్ష్మీ రాజా, పి.సుదర్శన్ రెడ్డి, ఎస్.ఎ. అజీజ్, అక్బర్ బాషా, డి.శ్రీక ృష్ణ, ప్రశాంతి, డి. మహమ్మద్, కె.సుధాకర్, కె.సుధీకర్, ప్రధాన కార్యదర్శి ఎన్.రామక ృష్ణారెడ్డి, బి.మనోహర్, కామనూరు. శ్రీనివాసులు రెడ్డి, వి.రామంజుల రెడ్డి, ఎన్. శివశంకర్, డిస్కామ్, ఎం.వెంకటరామరాజు, బి.లక్ష్మీదేవి, పి.వెంకట సుబ్బయ్య, పి.చంద్రారెడ్డి, ఎస్.గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య

మధ్యాహ్న భోజనం తిని

9 మంది విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి-తొండూరు

మధ్యాహ్న భోజనం తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. మండలంలోని యావవారిపల్లె గ్రామం మండల పరిషత్ పాఠశాలలో ఎప్పటి లాగే మధ్యాహ్న భోజనం విద్యార్థులు తిన్నారు. భోజనం తిన్న కొద్ది సేపటికి 9 మంది విద్యార్థులు కడుపునొప్పి, విరేచనాలు, వాంతులతో ఇబ్బంది పడ్డారు. వెంటనే పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తరువాత అస్వస్థతకు గురైన విద్యార్థులను తొండూరు, లింగాల 108 వాహనాల ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు.. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల విద్యాధికారి భారతి హుటాహుటినా ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఘటనకు గల కారణాలపై విచారణ చేపడతామని, విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తామని ఆమె వెల్లడించారు.

విద్యార్థులను 108 వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్తున్న తల్లిదండ్రులు

జాతీయ లోక్ అదాలత్‌లో 35 వేల కేసులు పరిష్కారం

రూ.9.50 కోట్లు కక్షిదారులకు చెల్లింపు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని

ప్రజాశక్తి - కడప

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా 28 బెంచీలు ఏర్పాటు చేసి నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో రాత్రి 7 గంటల వరకు అందిన సమాచారం మేరకు 35 వేల కేసులు పరిష్కరించి రూ.9.50 కోట్లు మొత్తం తక్షిదారులకు చెల్లించడం చెల్లించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని, సీనియర్ సివిల్ జడ్జి, ఎస్. బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు, లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకున్నారని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేసిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ , బ్యాంకు ,చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్‌మెంట్, వైద్య , డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, పత్రికా సిబ్బందికి, రవాణాశాఖ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఎపిఎస్‌పి డిసిఎల్ అధికారులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కులకు, అగ్రికల్చరల్ అధికారులకు మిగతా శాఖల అందరికీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ క ృతజ్ఞతలు తెలియజేశారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

బకాయిలను వెంటనే విడుదల చేయాలి : జెఎసి

ప్రజాశక్తి - కడప : ఎస్‌సి, ఎస్‌టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని జెఎసి నాయకులు రామ్మూర్తి నాయక్ డిమాండ్. శనివారం ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ ఆఫీసర్స్ వాకర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు మైక్రో అండ్ స్మాల్ (చిన్న సూక్ష్మ) పరిశ్రమలకు నాలుగేళ్ల నుంచి సబ్సిడీ విడుదల కాలేదని అన్నారు. దీపావళి కానుకగా అందరికీ సబ్సిడీలు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పి అరకొరగా కొందరికి మాత్రమే విడుదల చేశారన్నారని వాపోయారు. రూ. 850 కోట్ల అవసరమైతే కేవలం రూ. 340 కోట్లతో సరిపెట్టారని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి చిన్న పారిశ్రామిక వేత్తలు బ్యాంకులతో ఎన్నో రకాల ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే సబ్సిడీ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, జిఎస్‌టి రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాబుమోజస్, సభ్యులు, ఇంజనీర్ గురప్ప, గోపాల్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి చొరవ

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగరంలోని 40, 48వ డివిజన్లలో నెలకొన్న డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. శనివారం కార్పొరేషన్ ఎస్ఇ, ఇఇలతో కలిసి ఆయా డివిజన్లలో పర్యటించారు. బిల్టప్ ప్రాంతంలో ఉన్న సిమ్లా ఫంక్షన్ హాల్ ఎదురుగా మురుగు నీరు నిలిచిపోతుండడాన్ని గమనించి, అక్కడ సమస్య పరిష్కారానికి నూతన కల్వర్టు నిర్మాణం అత్యవసరమని గుర్తించారు. ఈ మేరకు వెంటనే పనులు చేపట్టాలని అధికారులను శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో 48వ డివిజన్ ఇన్‌ఛార్జి శివారెడ్డి, 40వ డివిజన్ ఇన్‌ఛార్జి ఓబుల్ రెడ్డి, నాయకులు మలిశెట్టి సుబ్బరాయుడు, శశి వరకుమార్, నరసింహం కడప ఎఎంసి డైరెక్టర్ చార్లెస్, ధూపం రాజు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన మడక చక్రధర్

ప్రజాశక్తి-కడప

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ విషయమై టిడిపి తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్ కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెక్స్ లిస్టులో మన కార్పొరేషన్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సిఎం చంద్రబాబుకు సమస్యలు విన్నవిస్తున్న మడలక చక్రధర్

విద్యా రంగంలో ప్రయోగాలు వికటిస్తున్నాయి

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

ప్రజాశక్తి- కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాల విద్యా రంగంలో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు చేస్తున్న ప్రయోగాలు వికటిస్తున్నాయని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. కడప నగరంలోని జడ్‌పిహాల్‌లో శనివారం ఎస్‌టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంలో నూతన పోకడలకు పోకుండా పాఠశాలల్లో గుణాత్మక విద్య సాధనకు తగిన తోడ్పాటును ఉపాధ్యాయులకు అందిస్తుందని ఆశించామని పేర్కొన్నారు. 2025 జూన్ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠశాల విద్యారంగం ప్రయోగాలకులోను అవుతోందని తెలిపారు. ఉపాధ్యాయుడికి బోధనా సమయాన్ని ఇవ్వకుండా పాఠశాల నిర్వహణకే పరిమితం చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు సగటు ఉపాధ్యాయులను ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ఎస్ఎస్‌సి యాక్షన్ ప్లాన్ పేరుతో కేవలం ఒకటవ తరగతి పైనే విద్యా సంవత్సరం దృష్టి పెట్టి మిగతా తరగతులను నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ సిలబస్‌కు సంబంధం లేని పద్ధతిలో ప్రశ్నాపత్రాలను రూపొందించి ఉపాధ్యాయులు తయారుచేసిన ప్రశ్నాపత్రాలను పక్కనపెట్టి ప్రథమ్ అనే ఎన్‌జిఒ సంస్థ ద్వారా ప్రశ్నా పత్రాల తయారీలో ఉన్న అంతర్యం ఏమిటో అర్థం కాలేదని పేర్కొన్నారు. ఆ ప్రశ్నల ద్వారా మూల్యాంకనం చేపట్టడం అనేది అటు విద్యార్థులకు ఉపాధ్యాయులకు గందరగోళంగా మారిందని కాబట్టి ప్రశ్నాపత్రాల తయారి నుంచి ప్రథమ్ అనే సంస్థను తొలగించాలని డిమాండ్ చేశారు. 14న కడప ఆర్ట్స్ కాలేజ్ నుంచి జడ్‌పి హాల్ వద్ద వరకు నిర్వహించనున్న మహా ర్యాలీలో వేలాదిమంది ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు పాల్గొంటారని తెలిపారు. విద్యారంగం సంస్కరణ ప్రభావం అనే అంశంపై ఆదివారం జడ్‌పి హాల్‌లో సదస్సు నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు, ఉపాధ్యాయుని చీఫ్ ఎడిటర్ గాజుల నాగేశ్వర రావు, సంయుక్త అధ్యక్షులు సురేష్ బాబు, నాగిరెడ్డి, శివప్రసాద్, బాల గంగిరెడ్డి, ఇలియాస్ బాష, రమణారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, పాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, రాష్ట్రంలోని 25 జిల్లాల నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడపలోనే కొనసాగించాలంటూ ఒంటిమిట్ట జెఎసి నాయకులు తలపెట్టిన నిరాహార దీక్షలో శనివారం 8వ రోజుకు చేరుకుంది. ఇందులో వైసిపి నాయకులు దీక్షలు చేపట్టారు. పిడుగు వెంకట శేషారెడ్డి, ఆకే పాటి వేణుగోపాల్ రెడ్డి, సుంకేసుల సుబ్బరాయుడు, బత్తల సుబ్బ నరసయ్య, పందేటి చంద్రశేఖర్‌రాజు, షేక్ మహ్మద్ రఫీ దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను యతాస్థితికి తీసుకురావాలన్నారు. వారికి సంఘీభావంగా లంక రామిరెడ్డి, మండలంలోని వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రహస్య విచారణ పేదలకు అన్యాయమే

ప్రజాశక్తి - కాశినాయన

మండల పరిధిలోని శావిశెట్టిపల్లె, అక్కెంగుండ్ల రెవెన్యూ పొలాలలో శనివారం సెలవు రోజున రహస్యంగా భూ విచారణ చేపట్టడం ఇది పేదలకు అన్యాయం జరిగినట్లేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు యంబడి పోలయ్య అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్కెకగుండ్ల, శావిశెట్టిపల్లె రెవెన్యూ గ్రామాలలో మండలంలోని 10 గ్రామాల పేదలు పదేళ్ల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. హైదరాబాదుకు చెందిన కొంతమంది భూకబ్జాదారులు బినామీ ఆర్మీ పట్టాలు తీసుకొచ్చి ఈ భూములు తమవి అనడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. పట్టాలు గల వ్యక్తులు ఎవరు కూడా కనిపించడం లేదనే విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఒకే వ్యక్తి వందల ఎకరాలకు సంబంధించిన పట్టాల చేతపట్టుకుని వస్తే అధికారులు ఎలా వారికి వత్తాసు పలుకుతున్నారో అర్థం కాని పరిస్థితి అన్నారు. ఈ విషయం కలెక్టర్ స్వయంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అ కడపకు చెందిన కొంతమంది కబ్జాదారులు బినామీ పట్టాలు స ృష్టించుకుని పేదలను బెదిరిస్తూ ఇబ్బంది పెడుతుంటే 2017వ సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాదాపు 20 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశామని చెప్పారు. అప్పటి కలెక్టర్ స్పందించి ఐదుగురు తహశీల్దార్‌ను ఒక టీమ్‌గా చేసి విచారణ చేపట్టారని పేర్కొన్నారు. ఆ తరువాత అధికారులు కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఇదీలా ఉండగా రెండవ శనివారం సెలవు రోజు అని తెలిసి కూడా రెవెన్యూ అధికారులు శావిశెట్టి పొలంలో భూమి విచారణ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కనీసం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహస్య విచారణ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. భూ కబ్జాదారులకు వత్తాసు పలికిందుకే రహస్య విచారణ చేపడుతున్నట్లు బట్టబయలు అయిందని ఆరోపించారు. కలెక్టర్ వెంటనే స్పందించి పేదల సమక్షంలో ఇ భూ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్షలకు సిద్ధమవుతాయమని అవసరమైతే జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

కొనసాగుతున్న టెట్ పరీక్షలు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పరీక్షలు జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన కేంద్రాలలో కొనసాగుతూ ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు కేంద్రాలలో 1,042 మంది అభ్యర్థులకు గాను 980 మంది హాజరయ్యారు. 62 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు కేంద్రాలలో 910 మంది అభ్యర్థులకు గాను 853 మంది హాజరయ్యారు. 57 మంది గైర్హాజర్ హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డిఇఒ షంషుద్దీన్ పర్యవేక్షించారు.

అలజడి! ప్రజా'దృష్టి'

జిల్లాలోని ఇటీవలి పరిణామాలు అలజడిని కలిగించాయి. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్రంలోని కూటమి నాయకత్వం అంగన్వాడీ వర్కర్లకు హామీలను ఇచ్చింది. అప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కలెక్టరేట్ల ఎదుట అంగన్వాడీలు ధర్నాలు, నిరసనలతో హోరెత్తించింది. 2024 ఎన్నికల ప్రచారం సందర్భంగా అలవెన్స్‌లు, వేతనాల పెంపు, ఉద్యోగోన్నతులు, భృతి వంటి సదుపాయాలను చెల్లించాలని పట్టుబడుతోంది. అప్పటి వైసిపి సర్కారుకు వ్యతిరేకంగా చేపట్టిన అంగన్వాడీల పోరాటానికి జిల్లాకు చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు పుత్తా నరసింహారెడ్డి, ఆర్.శ్రీనివాసరెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంపై అంగన్వాడీల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం, కడపలో నిర్వహించిన టిడిపి మహానాడు సందర్భంగా కడపలో 12 రోజుల వ్యవధిలో ఉక్కు పరిశ్రమను పనులు ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ వెలవెలపోతోంది. డివైఎఫ్ఐ వంటి విద్యార్థి, యువజన సంఘాలు, సిపిఎం ఉద్యమించిన సందర్భాల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి, కలెక్టర్లను పంపించడం పరిపాటిగా మారింది. అనంతరం ఎటువంటి ఉక్కు పనుల్లో పురోగతీ కనిపించని పరిస్థితి నెలకొంది. కూటమి సర్కారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట రాష్ట్రంలోని టిడిపి నాయకత్వం కేంద్రంలోని ఎన్డీయేలోని ప్రధాన భాగస్వామ్య పక్షమైన బిజెపి సర్కారుపై కడప జిల్లా పరిషత్ సమావేశ ప్రాంగణం వేదికగా ధర్మపోరాట దీక్ష పేరుతో విమర్శల వర్షం కురిపించింది. ధర్మపోరాట దీక్షలో ప్రస్తుత అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ ప్రధానపాత్ర పోషించారు. ప్రస్తుతం బిజెపి తరుపున ఎంపీగా గెలిచి, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ద్రోహం చేయడం ఏమిటనే వాదన వినిపిస్తోంది. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటును విస్మరించి, అనకాపల్లిలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కసరత్తు చేయడం ఎంతవరకు సబబనే ప్రశ్న వినిపిస్తోంది. ఇటువంటి ద్వంద్వవైఖరిపై సర్వత్రా విమర్శల వర్షం కురుస్తోంది. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు నియోజకవర్గమైన జమ్మలమడుగులో బిజెపి తరుపున గెలిచిన ఎమ్మెల్యే, ఇదే ప్రాంతానికి చెందిన సిఎం రమేష్ అనకాపల్లి ఎంపీగా గెలిచారు. వెరొకరు పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అధికార పక్షమైన బిజెపి ప్రజాప్రతినిధులు బిజెపి కేంద్ర నాయకత్వంతో సంప్రదింపులు చేసి ఉక్కు పరిశ్రమను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ప్రధాన అడ్డంకిగా మారిన కేంద్రంలోని బిజెపి సర్కారును ఒప్పించాల్సిన గురుతరమైన బాధ్యతను నెరవేర్చాలి. లేనిపక్షంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల పట్ల రాష్ట్ర ప్రజానీకం విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనే సంగతిని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పొంచి ఉన్న ప్రమాదం

- కొత్త బస్టాండ్ సమీపంలో డ్రెయినేజీ గుంత

- పట్టని మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం

ప్రజాశక్తి - కడప

కడప ఆర్‌టిసి కొత్త బస్ స్టాండ్ ఉత్తరం వైపు, విజయ హోటల్ ఎదురు, చెన్నై షాపింగ్ మాల్ సమీపంలో, అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న వరద నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) జాయింట్ వద్ద పెద్ద గ్యాప్ ఏర్పడి ఉంది. ఈ గ్యాప్ కారణంగా రోజూ రాకపోకలు సాగించే ప్రజలు, పాదచారులు, తీవ్ర ప్రమాదానికి గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వర్షాకాలంలో ఈ గ్యాప్ స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ ప్రాంతంలో ప్రయాణించేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం సంభవించే ఇంత సమస్య ఉన్నా కూడా కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజల భద్రతను, వాహనదారుల, పాదాచారుల రక్షణను దృష్టిలో ఉంచుకొని ఈ డ్రెయిన్ జాయింట్ గ్యాప్‌ను వెంటనే పూడ్చి మరమ్మతులు చేపట్టాలని సంబంధిత మునిసిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ జాయింట్ గ్యాప్

జాయింట్ గ్యాప్‌ను వెంటనే పూడ్చాలి..



ప్రమాదం పొంచి ఉన్న వరద నీటి కాలువ జాయింట్ గ్యాప్‌ను వెంటనే పూడ్చి మరమ్మతులు చేపట్టాలి. చాలా రోజు లుగా ఈ సమస్య ఉన్నా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వారు స్పందించకపోవడం చూస్తుంటే ప్రజలు, పాదాచారులు, ప్రయా ణికుల భద్రత రక్షణ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలి.

- బి.పి.సుధాకర్, న్యాయవాది, కడప.

మంచు మయం.. దారి మాయం

పల్లెలను కప్పేస్తున్న మంచు దుప్పటి - పడిపోతున్న ఉష్ణోగ్రతలు - నెమ్మదిగా వెళుతున్న వాహనచోదకులు

తెల్లవారుజామున కమ్మేసిన పొగ మంచు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పల్లెలను కప్పేస్తున్న పొగమంచు చాలా ఆహ్లాదంగా ఉంటుంది. పొలాలు, రోడ్లు, ఇళ్లపై మంచు దుప్పటిలా పరుచుకుంటుంది. ఈ వాతావరణాన్ని చూడడానికి చాలా మంది ఇష్టపడతారు. అయితే ఇదే పొగమంచు వల్ల అనర్థాలు కూడా కలుగుతాయి. ముఖ్యంగా దారి కనబడక వాహన ప్రమాదాలు జరుగుతాయి. అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయి. ఇటీవలి కాలం నుంచి చలి తీవ్రమైంది. కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. ఒక్కసారిగా వాతావరణం పూర్తిగా చల్లబడిపోవడంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మరుసటిరోజు ఉదయం 8 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చలి ఎక్కువగా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి అంతగా చలి కనిపించలేదని పలువురు చెబుతున్నారు. రాబోవు రోజుల్లో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ చెబుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చలి నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలంటూ వాతావరణ శాఖ సూచిస్తోంది.

దట్టంగా పొగ మంచు..

అర్ధరాత్రి ఒంటిగంట దాటినప్పటి నుంచి తెల్లవారుజాము వరకు పొగ మంచు దట్టంగా అలుముకుంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పొగ మంచు ఎక్కువగా కనిపిస్తుంది. జాతీయ రహదారుల వెంబడి వెళ్లే వాహనాలకు పొగ మంచు ఆటంకం కల్పిస్తుంది. వివిధ పనుల నిమిత్తం వెళ్లే గ్రామీణ రైతులు, వ్యవసాయ కార్మికులు, వ్యాపారాల కోసం వెళుతున్న చిరు వ్యాపారులకు పొగ మంచు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. ప్రయాణాలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై ప్రయాణించే పెద్ద వాహనాలకు పది మీటర్లు మించి దారి కనపడని పరిస్థితి. పలువురు పొగ మంచు తగ్గేవరకు వాహనాలను రోడ్ల పక్కన పార్కింగ్ చేస్తున్నారు. తెల్లవారుజామునే పొట్టకూటి కోసం పనులకు వెళ్లే భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు ఇతరులు మంచు దెబ్బతో అవస్థలు పడుతున్నారు. జిల్లాలో పలుచోట్ల వరి పంట చివరి దశలో ఉంటూ కోతకు వస్తుంది. ఈ నేపథ్యంలో మంచు దెబ్బతో యంత్రాల ద్వారా కోతలు పలుచోట్ల జోరుగా చేపడుతున్నారు. తెగుళ్ల దాడి ఎక్కువగా ఉంటుందని పలువురు రైతులు వాపోతున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రైతులు రోడ్లకిరువైపులా ధాన్యాన్ని అరబోస్తున్నారు. మంచు దెబ్బ వల్ల తేమ శాతం తగ్గేందుకు అదనంగా ఒకటి నుంచి రెండు రోజులు సమయం పడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రగ్గులు, స్వెటర్లకు గిరాకీ..

చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లోనూ రగ్గులు, స్వెటర్లకు గిరాకీ పెరిగింది. చలి నుంచి రక్షణ పొందేందుకు పలువురు వీటిని వినియోగిస్తున్నారు. ఉన్ని దుస్తులు కావడంతో వెచ్చదనం వస్తుందన్న కారణంతో వీటిని ఉపయోగిస్తున్నారు. ఆయా వ్యాపారస్తులు అన్ని ప్రాంతాల్లోనూ తాత్కాలికంగా దుకాణాలను ఏర్పాటు చేసి అమ్మకాలు మొదలు పెట్టారు.

అనారోగ్యాలతో ఆసుపత్రులకు..

చలి తీవ్రత పెరగడంతో పలువురు అనారోగ్యాల గురువుతున్నారు. వైరల్ ఫీవర్లతో సతమతమవుతున్నారు. జలుబు, దగ్గు ఇతర ఇన్‌ఫెక్షన్‌లతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇదే అదునుగా పలు ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. రక్త పరీక్షలు, మందులు, ఒపి ఫీజుల పేరుతో పెద్ద మొత్తంలో గుంజుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి వ్యాధుల కాలంలో ప్రయివేటు ఆసుపత్రులపై నిఘా పెట్టి పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పెరిగిన చలి పులి

ప్రజాశక్తి - చాపాడు

గత వారం రోజులుగా చలి తీవ్రత పెరిగింది. పొగమంచు విపరీతంగా అలముకుంటోంది. పంట పొలాలు, రోడ్లను పొగమంచు చుట్టేస్తుంది. రహదారులపై ఉదయం 7.30 గంటల వరకు పొగమంచు అధికంగా ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రతకుకు ప్రజలు వణికోపోతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి వాహనదారులు మెల్లగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. పొగమంచు కారణంతో ప్రజలకు జలుబు, దగ్గు వేధిస్తోంది. చలి నుండి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

రోడ్లు, పొలాలను చుట్టేసిన పొగమంచు

ఆటోడ్రైవర్లు, కూలీలతో సూచనలిస్తున్న సిఐ రమణారెడ్డి

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి తెలిపారు. అధికలోడ్‌తో వెళుతున్న ఆటోలను శనివారం ఆయన పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రైవింగ్‌లో యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పక కలిగి ఉండాలన్నారు. డ్రైవర్ సీటు పక్కన అదనపు సీట్లు ఉంచి, ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మోటర్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి ఆటోలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు

సిమెంట్ బెంచీలు వితరణ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని గురజాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పప్పగారి రాములు రూ.55 వేలు విలువచేసే సిమెంట్ బెంచీలను వితరణ చేశారు. శనివారం గ్రామంలోని గురుకుంట కల్యాణమండపంతోపాటు గ్రామంలో 12 బెంచీలను పప్పగారి రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమానికి రిటైర్డ్ టీచర్ రాములు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాములు కుటుంబ సభ్యులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జయరామిరెడ్డిని పరామర్శిస్తున్న బీటెక్ రవి, నాయకులు

జయరామిరెడ్డిని పరామర్శించిన బీటెక్ రవి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డిని శనివారం పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పరామర్శించారు. జయరామిరెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో కర్నూలు ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొంది వేంపల్లెకు వచ్చారు. విషయం తెలుసుకున్న బీటెక్ రవి, పార్టీ మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్ ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. త్వరగా కోలుకొని పార్టీకి తమ విలువైన సేవలు, సూచనలు అందించాలని వారు జయరామిరెడ్డిని కోరారు. జయరామిరెడ్డి కుమారుడు శివకృష్ణారెడ్డితో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో టిడిపిపట్టణ అధ్యక్షులు వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యాసిన్, టిడిపి నేతలు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి, మారుతి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, కమటం హరికుమార్‌రెడ్డి, అశోక్, గంగాధర్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పట్టని ప్రభుత్వం

ప్రజాశక్తి - వేంపల్లె

తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కూటమి నాయకులిచ్చిన హామీని పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 నుండి అంగన్వాడీ హెల్పర్ల, వర్కర్ల వేతనాలు పెంచలేదన్నారు. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడీలుగా మార్చాలని కోరారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు చొరవ చూపడంలేదన్నారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులకు స్వస్తి పలకాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం బీమా రంగాన్ని హోల్‌సేల్‌గా ప్రైవేట్ రంగానికి అమ్మేసిందని ఆరోపించారు. ఇప్పటివరకు బీమా రంగంలో 74 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అనుమతి ఉండేదన్నారు. దాన్ని 100 శాతానికి పెంచుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రజల జీవితకాలపు పొదుపు సంక్షోభంలో పడుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ముప్పు అన్నారు. ఈ నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

తంబళ్లపల్లి : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ త్యాగరాజు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం 113 మంది విద్యార్థులకుగాను 97 హాజరైనట్లు తెలిపారు. తెలుగు మీడి యంలో 58 మందికి గాను 39 పరీక్ష రాయగా 19 మంది గైరహాజరయ్యారు. ఉర్దూ మీడియంలో నలు గురు విద్యార్థులు పరీక్షలు రాసినట్టు తెలిపారు. 175 మంది విద్యార్థులకు గాను 140 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : PRODDATUR

O.S.No. 530/2023

Perugu Naga Kumar, S/o Subbarayudu, aged about 60 years, Hindu Rtd Employee, Residing at Santhapeta, Near Peerla Chavidi, Behing Amma varisala, Kovelakuntla Town & Mandal, Nandyal District. ...Plaintiff

Vs

1. Perugu Nageswari, W/o Late P.Murali Nagesh, Hindu, aged about 48 years, House wife, R/o D.No.17/177, Kolvakatta Street, Proddatur Town & Mandal, Kadapa District.
2. Perugu Naresh Babu, S/o Late P.Murali Nagesh, Hindu, aged about 33 years, R/o D.No.17/177, Kalvakatta Street, Proddatur Town & Mandal, Kadapa Dist.
5. Perugu Sravani, D/o Late Mallikarjuna, Hindu, aged about 26 years, R/o D.No.17/109, Kalvakatta Street, Proddatur Town & Mandal, Kadapa District.
6. Perugu Kiran, S/o Late Mallikarjuna, Hindu, aged about 28 years, R/o D.No.17/109, Kalvakatta Street, Proddatur Town & Mandal, Kadapa District.
7. Perugu Bhupal, S/o Subbarayudu, Hindu, aged about 57 years, Hindu, R/o D.No. 17/110, Kalvakatta Street, Proddatur Town & Mandal, Kadapa District.

...Defendants No.1,2 and 5 to 7

ప్రతివాదులకు దావా సమన్లు

పై నెంబరు దావాలోని ప్రతివాదులు అయిన మీ పైన వాది దావా ఆస్తుల యందు భాగపరిష్కారము కోరి దావా దాఖలు చేసియున్నారు. అట్టి పై దావా యందు మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నయడల 19.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరుకావలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 19.12.2025

//By Order of the Court//

P.RAMA CHANDRA REDDY
B. RAMA DEVI
Advocates,
PRODDATUR.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
ARC. NO. 01 of 2025

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch Rep.by its Jr. Manager/ Authorized Person, ...Disputant

Vs.

Mr. S.Malli Karjuna Raju & 3 others ..Opponents

NOTICE TO OPPONENTS NO.3 AND 4.

Opp.3) Y.Pavana kumar yadav S/o Y krishnaiah, D/O 5-120 Somayajulapalli Annular Kadapa

Opp.4) D.Sunil kumar yadav S/o D.Raghavaiah, Record Asstaiant Govt Jr college for Girls Jammalmadugu Kadapa

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 81005/41 Which was sanctioned bearing prior sanction order No. 245/2018 dated on 29-12-2018 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is Rs. 409724/-

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date 20-12-2025 at 10.30 A.M.

Hearing Date:20-12-2025.

By Order of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TIRUPATI.

పార్టీ పటిష్టతకు గ్రామ స్థాయి నుంచి కృషి చేయాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి పటిష్టతకు గ్రామస్థాయి నుంచి సభ్యులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్.రఘురామిరెడ్డి కోరారు. మండల పరిధిలోని అల్లాడుపల్లె దేవళాలులో శనివారం ఆయన కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ, సబ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో కమిటీ సభ్యులకు పార్టీ ఐడి కార్డు ఇస్తామన్నారు. వైసిపిలో కోవర్టులకు స్థానం లేదన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. కమిటీల్లో ఇతర పార్టీల వారికి స్థానం లేదన్నారు. ఈనెల 15న జిల్లా కేం ద్రంలో ర్యాలీ ఉంటుందని, ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన పిలుపు ని చ్చారు. ఈనెల 21న జగన్ జన్మదినం సందర్భంగా ప్రతి గ్రామంలో రచ్చ బండ వద్ద సమావేశాలు జరపాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మ మ య్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్ర టరీ రవిశంకర్‌రెడ్డి, నాయకులు వినయ్‌కుమార్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, కిషోర్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఓబుల్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-వీరబల్లి

మామిడి తోటల రైతులు పకృతి వ్యవసాయంతో మంచి లాభాలు పొందవచ్చని ఎఫ్ఆర్‌డిఎస్ చైర్మన్ రాజశేఖర్‌రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుర్రప్పగారిపల్లి పంచాయతీలో తన మామిడి తోటలో నిమ్మకాయలు, కోడిగుడ్లు, బెల్లం కలిపి ద్రావణాన్ని తయారు చేసే పద్ధతిని రైతులకు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ఆవశ్యకత, వ్యవ సాయ విధి విధానాలు పకృతి విశిష్టత గురించి వివరించారు. భూ సమ తుల్యత వైవిద్యం కాపాడుకోవడం ప్రజలందరి సమష్టి బాధ్యతని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం మామిడి రైతులకు లాభదాయకం, ఎందుకంటే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుంది, మంచి నాణ్యతతో కూడిన పంట వస్తుం దన్నారు. క్రిమిసంహారక రసాయనక ఎరువులు వాడడం వలన మామిడి కాయలు పండించిన రైతులకు ఎగుమతులకు అనుకూలంగా లేదు. ఏప్రిల్, మే, నెలలో మామిడి కాయలకు రేట్లు ఉన్నప్పటికీ జూన్, జూలైలో రేట్లు భారీగా పతనమై మామిడి రైతులు నష్టాలు ప్లాలవతున్నారన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి, లాభాలు రావాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలన్నారు.

భవిష్యత్తు తరాలు రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలంటే పకృతి వ్యవసాయమే పరిష్కార మార్గమన్నారు. మామిడి రైతులు మామిడి చెట్లకు పశువుల ఎరువు, కోళ్ల పెంట, పచ్చి రొట్టె ఎరువులు వేసి, ద్రావణం పిచికారి చేసి నట్లయితే మంచి దిగుబడి వస్తుందన్నారు. వీరబల్లి మండలం అంత ర్జాతీయ పరంగా మామిడి కాయలకు మంచి గిరాకీ ఉంది. మామిడిలో ఫ్రూట్ కవర్ విధానం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. దీనివల్ల రైతులకు మంచి ఆదాయం వస్తుంది మార్కెట్లో మంచి ధర లభిస్తుంది, ఫ్రూట్ కవర్ విధానం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. మంచి నాణ్యత, దిగుబడి వల్ల రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుంది. రైతులందరూ పకృతి కషాయాలు తయారు చేసుకుని సేంద్రియ పద్దతిలో వ్యవసాయం చేయాలని కోరారు.

పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో లోపించిన పారిశుధ్యం

దర్శమిస్తున్న మద్యం బాటిళ్లు, చెత్తాచెదారం-పట్టని పర్యాటకశాఖ అధికారులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రముఖ పర్యాటక కేంద్రం.. వేసవి విడిదిగా పేరుగాంచిన హార్సిలీహిల్స్ ప్రకృతి అందాలకు నెలవు. ఇదంతా ఒకప్పటి మాట. ప్రస్తుతం ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పగిలిన గాజు సీసాలు, మందు బాటిళ్లతో దర్శనం ఇవ్వడంతో పర్యాటకుల సైతం అస హనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రయివేట్ అతిథి గృహాల నుంచి పెద్దఎత్తున మురు గునీరు గాలి బండపై ప్రవహిస్తుండడం, మురుగునీరంతా నీటి కొలనులా ఏర్పడడం, దుర్వాసన వెదజల్లుతోంది. గాలిబండ వద్ద సూర్యాస్తమయం సమయంలో పర్యాటకులు అధిక సంఖ్యలో వీక్షించడానికి వస్తుంటారు. ఈ పగిలిన గాజు సీసాలు, దుర్వాసన, చెత్తాచెదారం ఉండటంతో పర్యాటకులు విముఖత చూపుతున్నారు. ప్రకృతి ప్రేమికులకు వీటి వల్ల తీరని లోటు మిగులుతోంది. ఘాట్ రోడ్డుపై ప్రయాణాలు చేస్తున్న వాహన దారులకు అక్కడక్కడ కంకర తేలిన రోడ్లు, శిథిలావస్థకు చేరిన పిట్టగోడలు, కనిపించని సూచిక బోర్డులు ఇటీవల జరిగిన ప్రమాదాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పర్యాటకులు పేర్కొంటున్నారు. ఒబెరాయ్ ఏడు నక్షత్రాల హోటళ్లకు ప్రభుత్వం భూకేటాయింపు దిశగా అడుగులు వేయడంతో యుద్ధ ప్రాతిపదికన భూకేటాయింపు దిశగా బిజీగా అధికారులు, మధ్యతరగతి చిన్న తరహా ప్రకృతి ప్రేమికులకు సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు మొగ్గుచూపడం లేదని పర్యాటకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటుదాం

ప్రజాశక్తి-మదనపల్లె టౌన్

మదనపల్లి సమీపంలోని కొండమర్రిపల్లి గ్రామంలో ఎన్ఎస్–ఎస్ స్పెషల్ క్యాంపు ఆరవ రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు గ్రామ ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో విద్యా ర్థులు చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. చెట్లు మన జీవితానికి ఎంత అవసరమో, వాటిని ఎలా సంరక్షించుకోవాలో గ్రామస్తులకు వివరించి చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గురు ప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. దేవేంద్ర నాయక్, ఫిజికల్ డైరెక్టర్ శరత్ కుమార్ పాల్గొని విద్యార్థుల సేవాభావాన్ని అభినం దించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.

వైసిపి కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని మొటుకు పంచాయతీ, చిన్న పల్లిలో నివాస ముండే వైసిపి కార్యకర్త హరినాథ్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ ఎంపిపి ఖలీల్‌అహ్మద్, హరినాథ్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఖలీల్ మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తాము సైతం నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. హరినాథ్‌రెడ్డి త్వరగా కోలుకో వాలని ఆకాం క్షించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పిం చారు. కార్యక్రమంలో ఎంపిటిసి రామసుబ్బారెడ్డి, రాయల్ సలీం, గట్ల మీద నరసింహనాయుడు, పి.నరసింహారెడ్డి, చిన్నపల్లి వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

'మిట్స్' ప్రొఫెసర్ రామ్‌ప్రియకు డాక్టరేట్

ప్రజాశక్తి-మదనపల్లె టౌన్

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బియూనివర్సిటీలో కం ప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆర్.రామ్ ప్రియాకు తమిళనాడు రాష్ట్రంలోని అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసినట్లు మిట్స్ డీమ్డ్ టు బియూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. అన్నామలై యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి పిహెచ్‌డి డిగ్రీ పొందిన ఆమె, అక్కడి అసోసియేట్ ప్రొఫెసర్, రీసెర్చ్ సూపర్‌వైజర్ డాక్టర్ ఎన్. సుగుణ పర్యవేక్షణలో 'ఐడెంటిఫికేషన్ ఆఫ్ పుల్మనరీ డిసార్డర్ యూజింగ్ ఆప్టిమైజ్డ్ డీప్ లెర్నింగ్ మోడల్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆర్.రామ్‌ప్రియాను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రోఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

క్షతగాత్రులకు తులసిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - కడప

కడప సమీపాన కొప్పర్తి వద్ద ఉన్న శ్రీకాంత్‌రెడ్డి ఇటుకల బట్టికి సంబంధించిన కార్మికులు మున్నా, దీపక్, లాల్ బాబు, ఉమేష్, కమలేష్ ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడ్డారు. వీరు కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ , చిన్నకోట్ల నాగరాజు రిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు .డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పని చేసే చోట కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

ప్రమాదం గురించి బాధితులను అడిగి తెలుసుకుంటున్న తులసిరెడ్డి

మాట్లాడుతున్న కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ

విలువలతో కూడిన రాజకీయాలు వాజ్‌పేయి సొంతం

- కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర ఉక్కు సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం ఎర్రముక్కపల్లె సర్కిల్ సమీపంలో వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. వాజపేయిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాజంలో అభివ ృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. కూటమికి ప్రజల మద్దతు అవసరమని తెలిపారు. అభివృద్ధి ప్రదాత, దాశనిక నాయకుడు అన్నారు. కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి - కలసపాడు

మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి బోధనబోయిన నిర్మల నారాయణ పేర్కొ న్నారు. స్థానిక మండల పరిషత్ సభా భవనంలో శనివారం ఎంపిపి అధ్య క్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి మండల అధికారులు సహకరించి అభివ ృద్ధి బాటలో నడిపించాలని కోరారు. ముఖ్యంగా రైతులు ఇబ్బంది పడకుండా వ్యవసాయ పంటలు సజ్జ, మొక్కజొన్న, తదితర పంటలకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. 13 గ్రామపంచాయతీలో తాగు నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం పనులపై దృష్టి సారించాలని ధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మహబూబ్‌బీ, జడ్‌పిటిసి అంకన గురువురెడ్డి, ఇఒపిఆర్‌డి మురళీమోహన్, ఎఒ సీతారామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని బుడ్డాయి పల్లె వద్ద కడప–కర్నూలు జాతీయ రహ దారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సీతానగరం గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన వ్యక్తిగత పని నిమిత్తం మైదుకూరు నుంచి ద్విచక్ర వాహనంపై తన ఊరి వైపు వెళుతుండగా బుడ్డాయి పల్లె మలుపు వద్ద ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం వెంకటేష్‌ను108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

గాయపడిన వెంకటేష్